

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

ఆదివారం 21 సెప్టెంబర్ 2025 8 పేజీలు



# తెలంగాణ మహిళలకు.. దసరా పండుగ కానుక

- రెండు చీరలు పంపిణీ చేయనున్న ప్రభుత్వం
- గతంలో విమర్శలు... ఈసారి నాణ్యతపై దృష్టి
- పండుగకు సరికొత్త రంగులు

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ ఆడబిడ్డలకు ఈ ఏడాది దసరా పండుగ ప్రత్యేకంగా మారనుంది. బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకు రెండు చీరలు అందించే నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిళకు రెండు చీరలు ఇవ్వబోతోంది. ఒక్కో చీర విలువ రూ.800 ఉండగా, మొత్తం రూ.1600 విలువైన వస్త్రాలను ఉచితంగా అందించనుంది.ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరలు పంపిణీ చేయనున్నారు. ఈ పంపిణీ కార్యక్రమం సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు ప్రతి నియోజకవర్గంలో, గ్రామ స్థాయి వరకు విస్తృతంగా జరుగనుంది. జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు పాల్గొనేలా ప్రణాళిక సిద్ధమవుతోంది.




2లో

జాతీయ రహదారుల నిర్మాణం,

## విస్తరణకై త్వరితగతిన భూసేకరణ

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

2లో




## బిడ్డా జర జాగ్రత్త !.. అన్ని తెరిచే ఉన్నాయి.!!

- నేటి నుండి పాఠశాలలకు సెలవులు - అదమరిస్తే అదో గతే..
- అధికారులు కళ్ళు తెరవకపోతే రెప్పపాటులో ప్రమాదం
- అదే జరిగితే మూల్యం చెల్లించేది ఎవరు ?

సూర్య కామారెడ్డి టౌన్

2లో







# తెలంగాణ మహిళలకు దసరా పండుగ కానుక

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

**- గతంలో విమర్శలు - ఈసారి నాణ్యతపై దృష్టి**

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పంపిణీ చేసిన బతుకమ్మ చీరలు నాసిరకమని మహిళల నుండి తీవ్ర విమర్శలు వచ్చాయి. రంగులు వదులుకోవడం, చీరలు చిరిగిపోవడం, మన్నిక లేకపోవడం వంటి సమస్యలు ఎదురవడంతో వాటిని చాలామంది మహిళలు వాడటానికి నిరాకరించారు. ఆ అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, ఈసారి రేవంత్ సర్కార్ ఉత్తమ నాణ్యత, ఆకర్షణీయ రంగులు కలిగిన చీరలను ఎంపిక చేసింది. చేనేత కార్మికులకు ఉపాధి ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలోని 6 వేల మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి లభించిందని అధికారులు వెల్లడించారు. తెలంగాణ చేనేత పరిశ్రమకు ఇది మద్దతు ఇచ్చే పెద్ద అవకాశంగా మారిందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**- పండుగకు కొత్త రంగులు**

బతుకమ్మ, దసరా పండుగలు తెలంగాణ ఆడబిడ్డలకు ఆత్మీయమైనవి. ఈ సందర్భంలో ప్రభుత్వం ఇస్తున్న ఈ కానుక సాధారణ బహుమతి మాత్రమే కాక, ప్రభుత్వ నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందంటున్నారు నిపుణులు. గ్రామీణ మహిళల నుండి నగర మహిళల వరకు అందరూ దీనిని స్వాగతిస్తున్నారు.ప్రతి ఆడబిడ్డ



కొత్త చీర కట్టుకోవాలన్న ఆకాంక్షను గౌరవిస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పండుగ ఉత్సవాలకు మరిన్ని రంగులు అద్దనుంది. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు "ఇది నిజమైన దసరా కానుక"గా భావిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణకై త్వరితగతిన భూసేకరణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో భూసేకరణ అంశంపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి పనులకు అవసరమైన భూసేకరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలను ఆయా జిల్లాల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందించాల్సిన పరిహారం, ఇప్పటికే పూర్తయిన పరిహారం చెల్లింపులు, మార్కెట్ రేటు, భూమి అప్పగించడంలో జాప్యం జరుగుతున్న చోట అందుకు గల కారణాలు తదితర విషాయల గురించి సీ.ఎస్ కలెక్టర్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలు, విస్తరణ పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో, భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సీ.ఎస్ సూచించారు. ఇప్పటికే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం




చేసుకోవాలని, అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి భూసేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణ విషయంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, జాతీయ రహదారి సంస్థకు భూములు స్వాధీనం చేయాలని ఆదేశించారు. భూసేకరణ కోసం అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయని, పనులు చేపట్టేందుకు కాంట్రాక్ట్ ఏజెన్సీలు కూడా సమాయత్తం అయి ఉన్నందున భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చొరవ చూపాలని సూచించారు. ఆయా సెక్షన్ల పరిధిలో ఎంత పని పూర్తయ్యింది, ఇంకా ఎంత మిగిలి ఉంది, ఎక్కడ పెండింగ్ ఉంది అన్నది పరిశీలన జరుపుతూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేందుకు వీలుగా అవసరమైన భూమిని సేకరించి నేషనల్ హైవే అథారిటీకి అప్పగించాలని అన్నారు. అటవీ భూముల సేకరణకు సత్వర అనుమతుల విషయంలో ప్రత్యేక చొరవ కనబర్చాలని సూచించారు. భూ సేకరణ ఇబ్బందులను అధిగమించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే 74 హెక్టార్ల భూమికి సంబంధించి అవార్డు ప్రక్రియ పూర్తయ్యిందని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. కోర్టు స్టే కారణంగా మరో 19.3 హెక్టార్ల భూ సేకరణ ప్రక్రియ నిలిచిందని, ఇటీవలే కోర్టు స్టే తొలగినందున సత్వరమే భూసేకరణను పూర్తి చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎఫ్ఓ వికాస్ మీనా, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ డీ-సెక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాస్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ఆధ్వర్యంలో గుప్పెడు బియ్యం

## - పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిది**

కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండల పరిధిలో ఇటీవల వరదలతో నష్టపోయిన కుటుంబాలకు సహాయం అందించడానికి మహిళా శక్తి ఆధ్వర్యంలో "గుప్పెడు బియ్యం" అనే పేరుతో కలెక్టర్ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం రోజున సహాయం అందించడానికి రాజంపేట మండలంలోని 20 గ్రామ సంఘాల పరిధిలో ఉన్న 584 స్వయం సహాయక సంఘాల సభ్యులు ముందుకు వచ్చి మొత్తం 22 క్వింటాళ్ల పైచిలుకు బియ్యం సేకరించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మొదటిగా రెండు తాండాల (నడిమి తండా, ఎల్లాపూర్ తండా) నుండి 10 మంది భాదితులకు బియ్యం బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేసి మహిళా సంఘాల ఐకమత్యానికి, సహకారానికి చక్కటి నిదర్శనమని, "ఆపదలో మేమున్నాం" అనే గొప్ప భరోసాను భాదితులకు కల్పించి ముందుకు వచ్చి సహాయం చేసిన మహిళా సంఘాలు ఆదర్శనీయంగా నిలిచాయని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సహకారంతో పాటు దాతలు ఇచ్చే సహకారం వరద భాదితులకు ఎంతో ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయని మహిళా సంఘాలను స్ఫూర్తిగా తీసుకొని ఇతర సంఘాలు మరియు ఎవరైనా వరద భాదితులకు సహాయం అందించేందుకు ముందుకు రావాలని అన్నారు. సాటి మనుషులను ఆపద సమయంలో



ఆదుకోవడం పట్ల మహిళా సంఘ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, DRDO సురేందర్, అదనపు DRDO విజయలక్ష్మి, APM రాజారెడ్డి,సీసీలు CCs, మండల సమైక్య రాజంపేట అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి లత, కోశాధికారి లావణ్య, నడిమి తండా, ఎల్లాపూర్ తండాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం...

**సూర్య బోధన్ రూరల్**

సాలూర మండలం హున్సా గ్రామానికి చెందిన నందకుమార్ (21) అనే యువకుడు పటాన్ చెరు వద్ద వాటర్ ట్యాంకుతో కూడిన ట్రాక్టర్ ఢీకొని మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు నందకుమార్ తన ఉద్యోగ రీత్యా బైక్ పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదం చోటుచేసుకొని మృతి చెందినట్లు తెలిపారు.మృతుడికి ముగ్గురు అక్కలు ఉండగా సంవత్సరం క్రితమే మృతుడి తండ్రి దేవయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మృతదేహానికి పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో పంచనామా నిర్వహించి మృతదేవాన్ని మృతుడి స్వగ్రామానికి శనివారం రాత్రి తరలించారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు, బంధువులు డిమాండ్ చేశారు. నందకుమార్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అములుకున్నాయి.



## బిడ్డా జర జాగ్రత్త !.....అన్ని తెరిచే ఉన్నాయి.!!

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో పెద్ద చెరువు పరిసర ప్రాంతాల్లో వరద ప్రవాహానికి కొట్టుకుపోయినటువంటి రహదారి,సిమెంటురోడ్డు, చెరువు మత్తడి యొక్క చివరి భాగం కోతకు గురి కావడం ప్రమాదానికి పరాకాష్టగా మారింది.అక్కడ చాలా భయానక వాతావరణంలో రహదారి ఉండడం చేత, అధికారులు పట్టించుకోకుండా కండ్లకు గంతలు గట్టినట్టుగా వ్యవహరిస్తున్నారు ,నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా ఏర్పడడంతో ప్రజలకు పర్యాటకులకు ఎప్పుడు ఏం జరుగునో ఎవరికీ అర్థం కాని పరిస్థితి ఏర్పడ్డది, ఇకనైనా సంబంధిత అధికారులు కళ్ళు తెరవాలని గంగానగర్ కాలనీ వాసులు, ప్రజలు వాపోయారు.

## గత ప్రభుత్వం 10సంవత్సరాలలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టింది

**- స్కాలర్షిప్‌లు లేవు, ఫీజు రియంబర్స్మెంట్ లేదు**

**- 3500 కోట్లు బకాయి పెట్టారు**

**- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గత పది సంవత్సరాల్లో విద్యా వ్యవస్థ భ్రష్ట్ పట్టిపోయిందని రాష్ట్ర ప్రభుత్వం సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్లో ఆర్కే డిగ్రీ కళాశాల విద్యార్థులకు, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ ఆయాయంలో స్కాలర్షిప్లు లేవు, ఫీజు రియంబర్స్మెంట్ లేదు, 3500 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయి పెట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుతలవారీగా వాటిని విడుదల చేస్తూ విద్యావ్యవస్థ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. నియోజకవర్గానికి ఒకటి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలు నిర్మిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయంలో ఇప్పటివరకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కామారెడ్డి ఆర్కే డిగ్రీ కళాశాల విద్యార్థులు కామారెడ్డి పేరును ప్రపంచవ్యాప్తంగా తెలిసేలా చేయాలన్నారు. ఐఏఎస్ ఐపీఎస్ లాంటి ఉద్యోగాలు సాధించి కామారెడ్డి పేరును నిలబెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజీ కేటాయించడం జరిగిందన్నారు. కామారెడ్డి ని స్టడీ అబ్బుగా ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను పంపిణీ చేశారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. పలు అంశాల్లో బహుమతులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే డిగ్రీ కళాశాల సీఈఓ జైపాల్ రెడ్డి, డైరెక్టర్లు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## " నయా ట్రెండ్..."

**- నిరుద్యోగులకు స్వయంఉపాధి..!**

**- మధ్యతరగతి వారికి ఆసరా..!!**

**సూర్య కామారెడ్డి టౌన్:**

జిల్లా నలుమూలల నుండి వచ్చె మధ్య తరగతి ప్రజల అవసరానికి తగ్గట్లు తక్కువ పెట్టుబడి తో తక్కువ ఖర్చుతో మధ్యతరగతి కుటుంబాలకు ప్రజలకు ఆటో డ్రైవర్లకు చిరు వ్యాపారులకు తక్కువ ధరకే మధ్యాహ్నం సమయంలో అవసరానికి తగ్గట్టుగా భోజనాలను ఏర్పాటు చేసి ఇతరులకు జీవనోపాధి కల్పి స్తూ, వారు జీవిస్తూ వారి యొక్క కుటుంబాలను పోషించుకుంటున్నారు ఈ వీధి భోజన చిరు వ్యాపారులు. అందుబాటులో తక్కువ ధరకే లభించడంతో చాలామంది ఇంట్లో తిన్న భోజనాన్ని మరిపిస్తూ మంచి రుచితో రుచికరమైన వంటకాలను అందిస్తున్నారు. ఆపదలో ఉన్న వారే కాకుండా ఆకలితో ఉన్నవారికి తక్కువ ధరకే భోజనం అందిస్తున్నా రని కస్టమర్లు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఇలాంటివి కామారెడ్డి లో ఎక్కువ వెలిసే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.



# 100 రోజుల కార్యక్రమంలో భాగంగా... "వన మహోత్సవం"

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి మునిసిపల్ పరిధిలోగల 8వ వార్డ్ హౌసింగ్ బోర్డు లో కౌండిన్య కాలనీ మైసమ్మ పోచమ్మ దేవాలయం ఆవరణలో, అలాగే కౌండిన్య కాలనీలో శనివారం రోజున ఉదయం వన మహోత్సవం లో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా అందరూ మొక్కలు నాటడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటు వంటి మునిసిపల్ కమిషనర్ మొక్క నాటి ప్రతి ఒక్కరూ తమ యొక్క పుట్టినరోజున మొక్కను నాటాలని సూచించారు, డిఫెన్స్అ కాడమీ కరస్పాండెంట్ పి రాజేశ్వర్ ఆర్మీ రిటైర్డ్ మొక్క




నాటి ... జీవితంలో ప్రతి ఒక్క రూ ఒక్కనాటాలని చెప్పడం జరిగింది , అలాగే ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ మోహన్ రావు, 8వ వార్డు కాలనీ వాసులు అంజయ్య , మంచి రవి, పాండురంగారావు, రమేష్ గుప్తా, ఉదయ్ డిఫెన్స్ అకాడమీ అప్కమింగ్ సోల్జర్స్ 50 మందికి పైగా ఈ యొక్క చెట్లు పెట్టే ప్రోగ్రాంలో పాల్గొనడం జరిగింది ,ఇలాంటి ప్రోగ్రామ్స్ ఎక్కడున్నా ఉదయ్ డిఫెన్స్ అకాడమీ వారు ముందు ఉంటామని చెప్పడం జరిగింది గతంలో జి ఆర్ కాలనీలో ఆస్తి నష్టం జరిగిన ప్పుడు కూడా మన ఉదయ్ డిఫెన్స్ అకాడమీ వారు ముందుండి జీయర్ కాలనీలో పెద్ద మొత్తంలో ఇండ్లు క్లీన్ చేయడం కానీ అక్కడున్న కాలనీ వాసులకు హెల్ప్ చేయడం జరిగిందన్నారు .

## సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దాం

**సూర్య పిట్లం**



మండలంలోని అల్లాపూర్ గ్రామం అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసంలో భాగంగా పోషణ్ అభియాన్ పోషణాపక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్ వైజర్ పద్మ మాట్లాడుతూ సరైన పోషణతో ఆరోగ్య వంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దాం అని పేర్కొన్నారు. పోషకా ఆహార లోపం లేకుండా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు తెలియచేయడం జేశారు. పోషక విలువలు మన దగ్గర ఉన్న ఆకు కూరలు, కూరగాయాలు. చిరు ధాన్యాలలో ఉంటుందని, వీటిని సరైన పద్ధతిలో వినియోగించుకోని ఆరోగ్యవంతులుగా ఉండాలని అవగాహన కల్పించారు. పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ సావిత్రి గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య- బిక్కనూర్**



బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని స్థానిక సిద్ధార్థ విద్యాలయంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు వివిధ రకాల పూలతో అందంగా తయారుచేసిన బతుకమ్మల వద్ద నృత్యాలు చేస్తూ సాంప్రదాయబద్ధంగా ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బండి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర సాంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ ఉత్సవాలను నేటితరం విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేసే విధంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీకాంత్ గౌడ్, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు మోహన్ గౌడ్, రవి, బాబు, వాసంతి, కల్పన, శైలజ, స్వర్ణలత విద్యార్థినిలు పాల్గొన్నారు

## చుక్కాపూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో శనివారం బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ప్రధాన కూడలి ఆలయం వద్ద గ్రామ మహిళలు తంగేడు, గునుగు, మందార, బంతి వంటి పువ్వులతో అందమైన బతుకమ్మలను తయారు చేసి అలరించారు. సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ మహిళలు ఆనందంగా గడిపారు. బతుకమ్మ సంబరాలు గ్రామానికి ప్రత్యేక శోభను తెచ్చాయని స్థానికులు పేర్కొన్నారు. పువ్వుల పండుగలో పాల్గొన్న మహిళలు ఐక్యత, ఆనందం, సంస్కృతి ప్రతిబింబాన్ని బతుకమ్మ చూపిస్తుందని తెలిపారు.

## పోచారం ప్రాజెక్ట్ పర్యాటకులకు పోలీసుల హెచ్చరిక

**- పోచారం ప్రాజెక్టు తిలకించడానికి అనుమతి లేదు**

**- ప్రాజెక్ట్ వద్ద పికెటింగ్ ఏర్పాటు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**




నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్ట్ సందర్శనకు అనుమతి లేదని స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. భారీ వర్షాలతో పోచారం డ్యామ్ పొంగి పొర్లుతుందని, ఈ సమయంలో సందర్శకులను అనుమతిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యాటకులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహకరించాల్సిందిగా ఎస్సై భార్గవ్ గౌడ్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

**సూర్య పిట్లం**



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలల సిబ్బంది, విద్యార్థినిలు శనివారం బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలలో రకరకాల పూలతో విద్యార్థినిలు, ఉపాధ్యు యులు బతుకమ్మలను పేర్చి కొలాటలతో ఉత్సాహ ంగా ఆడి పాడారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశా రు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు, ఉపా ధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్డును తొలగించాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో స్థానిక గ్రామ పంచాయతీ ఎదుట ప్రభుత్వ స్థలంలో మూడు నెలల క్రితం ఎలాంటి గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు ను తొలగించాలని కోరుతూ శనివారం బిఆర్ఎస్ పట్టణ నాయకుడు జ్ఞాన ప్రకాష్ రెడ్డి జిల్లా కేంద్రంలోని డిపిఓ కార్యాల యంలో డి ఎల్ పి ఓ శ్రీని వాస్ కు వినతి పత్రం అందజేసినట్లు ఆయన చెప్పారు. గతంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు స్పందించకపోవడంతో మరోసారి ఫిర్యాదు చేసినట్లు, ఈనెల 22వ తేదీ లోపు అక్రమ నిర్మాణాన్ని తొల గిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు దప్పు రవి, శంకర్ ఉన్నారు

## వేల్పూర్ ఆరోగ్య కేంద్రంలో పలు వైద్య పరీక్షలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వశక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా నరాల బలహీనత, దంత సంబంధిత వ్యాధులు,పిల్లల వైద్యనీ కి సంబంధించి పలు విభాగాల ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని మెడి కల్ ఆఫీసర్ వీణ తెలిపారు. డాక్టర్ చంద్రశేఖర్ న్యూరో, డాక్టర్ అజయ్ పిల్లల వైద్య నిపుణులు , డాక్టర్ అనిల్ దంత వైద్యులు, డాక్టర్ కీర్తన వీరు రోగులను పరీక్షించి మందులను అందజేశారు. ఇట్టి క్యాంపును జిల్లా వైద్యా ధికారిణి డాక్టర్ రాజశ్రీ, జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ పరిశీలించారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు నిధుల జమ

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణంలోనీ 13వ వార్డు టీచర్స్ కాలనీలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం లబ్ధిదారులకు నిధులు జమ అయ్యాయి. రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు ప్రత్యేక కృషి ఫలితంగా గృహ నిర్మాణంలో సలాబ్ దశకు చేరుకున్న లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం తరపున ఇప్పటివరకు రూ. 3 లక్షలు, అందులో తాజాగా రూ. 2 లక్షలు జమ అయ్యాయి.ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం, పోచారం శ్రీనివాస్ రెడ్డి,కాసుల బాలరాజులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మహమ్మద్ గౌస్, మున్సిపల్ సిబ్బంది, ఏఈ,వార్డు ఆఫీసర్ బాలరాజ్ పాల్గొన్నారు.

## మహిళల అక్షరాస్యత కోసమే ఉల్లాస్ కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**




చదువుకొని మహిళలను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఐకెపి ఎపిఎం సాయిలు చెప్పారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో మహిళా సమైక్య సభ్యులకు ఉల్లాస్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 22 పాఠశాలలలో ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలలో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు వాలంటరీ టీచర్ లు కృషి చేస్తున్నారని, మహిళా సమైక్య సభ్యులు చదువుకొని మహిళలను గుర్తించి వారు చదువుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు స్వాతి, రమేష్, వివోఏ స్వప్న మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పలు గ్రామాలకు చెంది న లబ్ధిదారులకు మంజూరైన ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభు త్వ సలహాదారు షబ్బీర్ అలీ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ అనారోగ్య కారణాలవల్ల ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన బాధితులకు చెక్కులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, పార్టీ సీనియర్ నాయకుడు విజయ్ గౌడ్, లబ్ధిదారులు నాయకులున్నారు.

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ఉచిత హెల్త్ క్యాంప్

**సూర్య రాజంపేట**



రాజంపేట్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శనివారము స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా చిన్నారులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు.స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం చిన్నారుల కోసం ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు స్పెషలిస్ట్ డాక్టర్ రాథోడ్ ప్రకాష్, పీడియాట్రిషన్ ఈ కార్యక్రమానికి హాజరై చిన్నారులకు వైద్యం అందించడం జరిగింది. చిన్నపిల్లలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డా. పద్మశ్రీ, సూపర్వైజర్ మొహమ్మద్ మంజూర్, గంగామణి, స్టాఫ్ నర్స్ ఇందిరా, ఫార్మసిస్ట్ పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, డి యి ఓ. మల్లికార్జున్, ఏఎన్ఎం జ్యోతి, చందబి, పాల్గొన్నారు..

# మారని టోల్ ప్లాజా తీరు మారని టోల్ ప్లాజా యజమాన్యం తీరు

## - లోకల్ వాహనాలకు టోల్ వసూల్

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా యాజమాన్యం తీరు మార్చుకోకపోవడంతో లోకల్ వాహనదా రులు తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా గత 8 నెలల క్రితం వచ్చిన నూతన టోల్ ప్లాజా కాంట్రాక్టర్ టోల్ ప్లాజాలో పనిచేసే స్థానిక సిబ్బందిని ఉద్యోగాల నుండి తొలగించి ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను పనిలో పెట్టుకోవడంతో సంవత్స రాల తరబడి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది రోడ్డుపాలయ్యారు. దీంతో అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి తొలగించిన స్థానిక సిబ్బందిని విధులలోకి తీసుకునేటట్టు చేశారు. దీనికి తోడు టోల్ ప్లాజా సిబ్బంది స్థానిక లోకల్ వాహనాలకు టోల్ వసూల్ చేయడం ప్రారంభించడంతో మరోసారి అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున టోల్ ప్లాజా వద్ద రాస్తా రోకో, ఇతర ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో సీఐ సంపత్ కుమార్ టోల్ ప్లాజా యాజమాన్యం, స్థానిక లోకల్ అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించి లోకల్ వాహనాలకు టోల్ మినహాయింపు ఇవ్వాలని సూచించడంతో ఎట్టకేలకు దిగివచ్చిన టోల్ ప్లాజా సిబ్బంది వాహనాలకు సంబంధించిన




ఆర్ సి జిరాక్స్ లు, ఆధార్ కార్డ్ జిరాక్స్ లు తీసుకొని గత రెండు నెలల నుండి టోల్ మినహాయింపు ప్రారంభిం చారు. కానీ మళ్లీ గత వారం రోజులుగా లోకల్ వాహన దారులకు టోల్ వసూల్ చేస్తుండడంతో లోకల్ వాహన దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రస్తు తం ఉన్న టోల్ ప్లాజా కాంట్రాక్టర్ తన ఇష్టానుసారంగా వ్యవ హరిస్తున్నాడని వాహనదా రులు వాపోతు న్నారు. లోకల్ వాహనదారులకు టోల్ నుండి మినహాయింపు ఇవ్వకపోతే మరోసారి ఉద్యమి ంచాల్సి వస్తుందని వాహనదారులు హెచ్చరి స్తున్నారు.

**టోల్ ప్లాజా ను తొలగించాలి**

మండల కేంద్ర శివారులో 44వ జాతీయ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా ఉన్న టోల్ ప్లాజా ను పూర్తిగా మండలం నుండి తొలగించాలని, పట్టణ సీనియర్ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ సలాం డిమాండ్ చేశాడు. శనివారం ఆయన మాట్లాడుతూ లోకల్ వాహనాలకు గతంలో ఎప్పుడూ లేని విధంగా గత 8 నెలల నుండి సంబంధిత టోల్ ప్లాజా సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తూ టోల్ వసూల్ చేయడం పట్ల ఆందోళన కార్యక్రమాలు చేపట్టా మని, ఆందోళనలకు దిగి వచ్చినట్టు నటించిన టోల్ ప్లాజా సిబ్బంది లోకల్ వాహనదారుల నుండి టోల్ వసూల్ చేస్తున్నారని, లోకల్ ఆధార్ కార్డు చూయించిన కూడా లోకల్ వాహనదారు లకు ఇబ్బందులు పెడుతూ ముక్కు పిండి టోల్ వసూలు చేస్తున్నారని, ఇప్పటికైనా టోల్ ప్లాజా సిబ్బంది గతంలో ఉన్న ప్రకారం లోకల్ వాహన దారులకు ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా టోల్ వసూల్ నిలిపివేయాలని, బిక్కనూర్ పట్టణానికి కేవలం కిలోమీటర్ దూరంలో టోల్ ప్లాజా ఉండడంతో పట్టణవాసులు వివిధ పనుల నిమిత్తం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న వివిధ కంపెనీలకు, వ్యవసాయ క్షేత్రాలకు తమ సొంత కార్లలో వెళితే టోల్ వసూల్ చేయడం సిగ్గుచేటని, మరోసారి అఖిలపక్ష నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఇప్పటికైనా టోల్ సిబ్బంది లోకల్ వాహనదారులకు మినహాయింపు ఇవ్వాలన్నారు

# టిఎల్ఎం మేళాలో రాష్ట్రస్థాయిలో రాణించాలి

## - విద్యాధికారి షౌకత్ అలీ

**సూర్య,లింగంపేట్**



జిల్లా స్థాయి టిఎల్ఎం మేళా తెలుగు విభాగంలో ద్వితీయ స్థానాన్ని గెలుపొందిన ఐలాపూర్ పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మ రాష్ట్రస్థాయి టిఎల్ఎంకి ఎంపిక కావడంతో ఆమెను శనివారం మండల విద్యాధికారి షౌకత్ అలీ శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యాధికారి షౌకత్ అలీ మాట్లాడుతూ లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న పద్మ అక్షర బాలశిక్ష తయారుచేసి సులభతరమైన విద్య విద్యార్థులకు అందించడంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి టిఎల్ఎం మేళాలో మండలానికి ద్వితీయ స్థానం తీసుకురావడం గర్వకారణం అభినందనీయమన్నారు.రాష్ట్రస్థాయి టిఎల్ఎం మేళలో పాల్గొని జిల్లా,మండ లానికి పేరు తెచ్చేలా మరింత సృజనాత్మకతో టిఎల్ఎల్ తయారుచేసి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ నోడల్ ఆఫీసర్ సాయన్న, ప్రధానోపాధ్యాయులు దామోదర్,పోల్కంపేట్ ప్రధానోపాధ్యాయుడు రాములు,పాల్గొని ఆమెను అభినందించారు.

# మండలంలోని పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**సూర్య రెంజల్**



మండలంలోని ఆయా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం బతుకమ్మ సంబరాలను అంబరాన్ని అంటే విధంగా ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయమైనటువంటి బతుకమ్మకు పండుగను మహిళలు, ఆడపడుచులు ప్రత్యేకంగా, ప్రకృతిలోని దొరికే తీరక పూలతో బతుకమ్మలను అలంకరించారు. ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను అంబరాన్ని అంటే విధంగా జరుపుకున్నారు. అనంతరం ఆయా గ్రామ శివార్లలోని చెరువులు, కాలువలలో నిమజ్జనం చేపట్టారు. ఈ వేడుకలను పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# దుర్గ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

## - బోధన్ ఏసిపి శ్రీనివాస్

**సూర్య రెంజల్**



రాబోయే దుర్గ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని బోధన ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. శనివారం రెంజల్ పోలీస్టేషన్ లో ఎస్సై చంద్రమోహన్ అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవా లను అంగరంగ వైభవంగా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. దుర్గా దేవి శోభాయాత్ర సమయంలో పెద్ద పెద్ద శబ్దాలు సౌండ్ సిస్టం లను పెట్టవద్దని, ముఖ్యంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు డీజే ను నిషేధించడం జరిగిందని ఏసీపీ తెలిపారు. పండుగలను ప్రతి ఒక్కరు ప్రశాంతంగా జరుపు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన రూరల్ సీఐ విజయ బాబు, ఎస్సై చంద్రమోహన్, ఎస్సై రాజు, ఎస్ఐ బాబురావు, ఆయా గ్రామాల దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని స్వచ్ఛ భారత్

**సూర్య రెంజల్**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని తాడిబిలోలి గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి మందిరం సమీపంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధాన మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని 10 రోజులపాటు వివిధ రూపాలలో కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంద న్నారు. అనంతరం ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్, మండల ఇంచార్జ్ కుర్రోళ్ల శ్రీధర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల ప్రసాద్, రాజు, బిజెపి నాయకులు విజయ్ యాదవ్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బతుకమ్మ సంబరాలు ఘనంగా

**సూర్య నసురుల్లాబాద్.**



మండలంలోని నర్సుల్లాబాద్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో శనివారం ముంద స్తు బతకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పూలతో కళకళలాడింది. విద్యా ర్థులు సంప్ర దాయ దుస్తుల్లో రాగా,వారు అలరార్చిన పూలతో అందమైన బతుకమ్మలను సమర్పించారు.ఈసందర్భంగాపాఠశాలప్రధానోపాధ్యాయులు హనుమాన్లు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయం, సాంస్కృతికప్రత్యేకతనుప్రతిబింబిస్తుందని తెలిపా రు.ఆడబిడ్డల పండుగగా పేరుపొందిన బతుకమ్మను చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అంద రూ కలసి జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాంచన, పుష్పలత, అనూష,రూప పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచా రు.విద్యార్థులు బతుకమ్మ చుట్టూ నృత్యాలుచేస్తూ సాంప్రదాయ గీతాలనుఆలపించారు.వేడుకలు పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావర ణాన్ని సృష్టించాయి.స్థానిక విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరై పిల్లలను అభినందించారు.

# నారాయణ పాఠశాలల్లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ పట్టణం సుభాష్ నగర్ నారాయణ పాఠశాలల్లో "గ్రాండు ప్యారెంట్‌డే" వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి విద్యార్థుల తాతయ్యలు, అమ్మమ్మలు,నాన్నమ్మలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారికీ పాఠశాల యాజమాన్యం ఆత్మలపాటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంలో AGM శివాజీ పేటల్ మాట్లాడుతూ... పిల్లలకు పేధాలు మరియు అందాందాలు,సహాయ సహకారాలు అప్పుడే ఉండాలని,మా సంస్కృతి, సంప్రదాయాలు,పిల్లలకు నేర్పించుకోవడంలో గ్రాండు ప్యారెంట్స్ యొక్క ప్రాధాన్యత ఎంత ఉండాలో తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ చంద్రన్,VP అక్షిత, తిరుమల,మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగింది.

# రాజంపేటలో బతుకమ్మ సంబరాలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ శారద శిశు మందిర్ లో బతుకమ్మ పండుగ" సంబరాలు అట్టహాసంగా జరిగాయి. విద్యార్థులందరు సాంప్ర దాయ దుస్తులు ధరించి సాయంత్రం అలుపు లేకుండా బతుకమ్మ, పాంటల కు "నృత్యాలు" చేసారు. తరువాత బతుకు నిచ్చిన బతుకమ్మను గంగమ్మ ఒడిలోకి సాగనంపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు మెత్తల పండరి నాథ్. ఉపాద్యాయులు. సుశ్మిత, సోనిప్రియా, స్వప్న, స్నేహిత, సమీర, రేణుక, సుమలత, పాల్గొన్నారు..

# మైలారం సహాకార సంఘంలో మహా జనసభ

**సూర్య నసురుల్లాబాద్.**



నసురుల్లాబాద్ మండలంలోని మైలారం వ్యవసాయ సహాకార సంఘం ఇన్‌ఛార్జ్ చైర్మన్ హనుమంతరావు ఆధ్వర్యంలో శనివారం మహాజన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యదర్శి నరేందర్ రైతులకు సంబంధించిన సమ స్యలను చర్చించారు.రైతు లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ,ధాన్యం బస్తాకు రూ.15 అదనంగా ఇవ్వాలని, 40 కిలోల బరువున్న బస్తాతీసుకోవాలని రైతులు ప్రతిపాదిం చారు. రైతుల సమస్యలను పరిష్కరిం చేందుకు సంఘం తగిన చర్యలు తీసు కుంటుందని హనుమంతరావుతెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, సభ్యులు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# వికసించని రాజీవ్ యువ వికాసం

## - ఆశల పల్లకిలో దరఖాస్తుదారులు

**సూర్య వేల్పూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుదారులకు ఆశల పల్లకిలో ఊరేగించినట్టుంది. చివరికి దాని ఉసేత్తకపోవడంతో పోవడంతో రాజీవ్ వికాసం కాస్త వికసించకుండా పోయింది. వేల్పూర్ మండలంలోని దాదాపుగా 1000 మంది రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకున్నట్లుగా సమాచారం. తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించే రాజీవ్ యువ వికాస పథకం మార్చి 15వ తేదీనా ప్రారంభించి ఈరోజు నుండే దరఖాస్తులను స్వీకరించారు. అయితే దరఖాస్తులు చేసుకోవడానికి షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతులు, మైనార్టీ వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులు ,ఆర్థికంగా బలహీన వర్గాలు ,దరఖాస్తులు చేసుకోవడానికి అర్హుల గా ప్రకటించారు. దరఖాస్తు ప్రక్రియను పూర్తయిన దృష్ట్యా జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇట్టి దానిలో ఒక్కో పథకానికి ఒక్కో విధంగా సబ్సిడీ అందించే విధంగా రుణాలు అందిస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఎలాంటి రుణాలను మంజూరు చేయలేదు. దీనికోసం దరఖాస్తుదారులు ఆఫీసుల చుట్టూ తిరిగి తమ సమయాన్ని వృధా చేసుకున్నామని వాపోతున్నారు. అయితే దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం 6 వేల 250 కోట్ల రూపాయల నిధులను కేటాయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో జూన్ 2న రెండు లక్షల లోపు యూనిట్లకు ప్రోసిడింగ్ ఇవ్వాలని నిర్ణయించింది. 50వేల వరకు 100% ,లక్ష వరకు 90%, 2 లక్షల వరకు 80 శాతం



నాలుగు లక్షల వరకు డెబ్బై శాతం, రాయితీని మంజూరు చేస్తామని ప్రకటించారు. అయితే రాష్ట్రంలోని యువతీ యువకులకు సొంత వ్యాపారాలు ప్రారంభించుకోవడానికి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం వ్యవస్థాపకతను ప్రోత్సహించడం కొరకు ఇట్టి రాజీవ్ వికాసాన్ని ప్రారంభించారు. కానీ ఇంతవరకు వేల్పూరు మండలంలో ఏ ఒక్కరి నీ కూడా లబ్ధిదారులు ఎంపికను చేయకపోవడం అదేవిధంగా సబ్సిడీని అందించకపోవడంతో దరఖాస్తుదారులు ఇప్పటికైనా అందిస్తారేమో అనిఆశల పల్లకిలో ఉన్నారు. రాజీవ్ యువ వికాసం ముఖ్య ఉద్దేశం నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతనందించి తమ కాళ్ళపై తాము నిలబడేలా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ వికాసం పథకాన్ని తీసుకురాగా పెద్ద ఎత్తున యువకుల నుండి స్పందన లభించింది. అయితే రుణాలను అందించినట్లయితే సొంత వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకొని జీవితంలో నిలదుకుపోవాలన్నా సంకల్పాన్ని కలిగి ఉన్న యువకులకు నిరాశ ఎదురైంది. ఇట్టి పథకము నిరంతరాయంగా కొనసాగుతుందని ప్రకటించగా 5 లక్షల మందిని అర్హులను ప్రభుత్వం ఎంపిక చేయడానికి ప్రతిపాదనలు తయారు చేసింది. కానీ ఇప్పటివరకు దాని ఊసే ఎత్తడం లేదు. తర్వాత దరఖాస్తుదారులకు కొత్త మెలిక పెట్టడంతో కంగుతిన్నారు. రుణాన్ని పొందడానికి సిబిల్ స్కోర్ కావాలని ప్రకటించడంతో అవాక్కయ్యారు. ఇట్టి రుణాన్ని మంజూరు చేసిన అనంతరం లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారు ఎంచుకున్న రంగాన్ని ముందుకు వెళ్లే విధంగా జూన్ 16 నుంచి యూనిట్ల ప్రారంభోత్సవానికి మార్గదర్శకాలు జారీ చేశారు. కానీ ఇంతవరకు లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం రుణాలు అందించకపోవడం అనేది యువకులకు నిరాశను మిగిల్చింది. గతంలో ఉన్న ప్రభుత్వాలు 10 సంవత్సరాలనుండి కార్పొరేషన్ల నుండి రుణాలు అందించలేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసాన్ని తీసుకువచ్చి యువకుల్లో ఆశను రేకెత్తించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతున్న దృష్ట్యా వయసు గడిచిపోయిన వారు ఇట్టి దానికి దరఖాస్తులు చేసుకొని తమ కాళ్లపై తాము నిలబడడానికి మంచి తరుణం అని భావించిన చివరికి వారికి నిరాశ ఎదురైంది. అయితే ఇట్టి పథకాన్ని ప్రారంభించిన అనంతరం చాలావరకు అవరోధాలు ఎదురయ్యాయి .దీనిపై రాజకీయం కూడా చోటుచేసుకుంది. అయితే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇట్టి పథకం పేరును మార్చాలని రాజీవ్ గాంధీ కి సంబంధం ఏమిటని ప్రశ్నిస్తూ దీని పేరు మార్చాలని తెలంగాణ అమరవీరులు శ్రీకాంత్ చారి ,యాదిరెడ్డి, కాళోజి ,పీవీ నరసింహారావు, పేర్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఏది ఏమైనా ఆశల పల్లకిలో ఉన్న యువతకు ఇట్టి రుణాలను అందించి జీవితంలో నిలదొక్కుకునే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకొని రుణాలను అందించాలని యువకులు కోరుతున్నారు.

## తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మ సంబరాలు

### -కాంప్లెక్స్ హెడమాస్టర్ శోభరాణి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ బాలికల ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించినట్లు కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు శోభారాణి తెలి పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో తెలం గాణ పండగలను, సంస్కృతిని కాపాడేందుకు పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు జరిపామన్నారు. విద్యా ర్థులు,ఉపాధ్యాయులు బతుక మ్మలను పేర్చుతూ,బతుకమ్మ ఆడుతూ ఉత్సా హంగా గడిపారన్నారు. పాఠశాలలో బతుకమ్మ సంబరాలు జరపడం వలన విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి తెలుసుకుంటారని అన్నారు. బతుకమ్మను భక్తిశ్రద్ధలతో పూజించి అందరు సుఖ సంతోశాలతో ఉండాలని కోరుకు న్నారు. వీరితోపాటు ఐలా పూర్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబ రాలు ఘనంగా నిర్వ హించా మని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతికి బతుకమ్మ పండగ నిదర్శమని అన్నారు. బతకమ్మను భక్తి శ్రద్ధలతో పూజిం చి అందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఐలాపూర్ చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మండలంలోని ఆయా గ్రామం లోని పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

### - మోడల్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరి ంచి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఇలియాస్ ప్రిన్సిపాల్‌గా వ్యవహ రించారు. విద్యార్థులకు ఇంకా ఉత్తమ పాఠాలు బోధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాంప్రసాద్ తెలిపారు.

**మోడల్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

మోడల్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను శనివారం విద్యార్థినీలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థినులు, అధ్యాపకులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ ఆటలాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాంప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందన్నారు. ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ అని,మన సంస్కృతి ,సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆటోనగర్‌లో మిగిలిపోయిన వినాయక విగ్రహాలపై బీజేపీ వినతి

**సూర్య బోధన్ రూరల్:**



బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి ఆటోనగర్‌లో రెండేళ్ల క్రితం వేసిన షెడ్‌లో తయారు చేసిన వినాయక విగ్రహాలు అమ్మగా మిగిలి శిధిలా వస్థకు చేరుకున్నాయి. శనివారం బీజేపీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆ ప్రదేశాన్ని పరిశీలించి, విగ్రహాలను నిమర్జనం చేయడానికి చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా బోధన్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు పసులోటి గోపీ కిషన్ మాట్లాడు తూ, "హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా వెంటనే విగ్రహాలను నిమర్జనం చేసే ఏర్పాట్లు చేయాలి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శులు అరవింద్, పవన్ కుమార్, సీనియర్ నాయకులు గొడుగు ధర్మపురి, కందికట్ల వాసు, గాదె సందీప్, గుంత గంగాధర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గౌతం గౌడ్‌తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - ప్రభుత్వ సలహాదారు

**సూర్య- బిక్కనూర్**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ ని నెరవేరుస్తుందని, ఇందులో భాగంగా ఎన్నికలకు ముందు రేషన్ డీలర్ల సమ స్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన విధంగా త్వరలోనే రేషన్ డీలర్ల సమస్య లను పరిష్కరిస్తామని, ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీ రేషన్ డీలర్లకు హామీ ఇచ్చారు. శనివారం జిల్లా రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికలకు ముందు రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న సన్నబియ్యాన్ని దిగ్విజయంగా పంపిణీ చేస్తున్న రేషన్ డీలర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ ల సంఘ జిల్లా అధ్యక్షుడు నాగుల సురేందర్, ప్రధాన కార్యదర్శి సంతోష్ రావు, మండల అధ్యక్షుడు చంద్రం, రేషన్ డీలర్లు కర్నాల శ్రీనివాస్, సామల భారత్ కుమార్, యాస రమేష్ రెడ్డి, జగదీష్, మల్లేశం రేషన్ డీలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి

**సూర్య మాక్లూర్**



ఆలూరు మండలం కల్లెడ గ్రామనికి చెందిన పెద్దగాని కిరణ్ కుమార్ గౌడ్ సీనియర్ న్యాయవాది ఇటీవల గుండె పోటుతో మరణించడం జరిగింది. వారి ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ అజార్ కిషన్ రావు,డేగ పోశెట్టి,గోపాల్ నగేష్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరు మృతి

**సూర్య- నవీపేట్**



నాగేపూర్ గ్రామంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం. నాగేపూర్ గ్రామానికి చెందిన తోకల గంగాధర్(40) అదే గ్రామం లో గల రైస్ మిల్లులో నైట్ వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తాడు. రోజు మాదిరిగా మంగళవారం ఉదయం విధులు ముగించుకొని సైకిల్ పై ఇంటికి వెళుతుండగా నవీపేట్ వైపు నుండి బాసర వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి వెనుక నుండి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కాగా వెంటనే జిల్లా కేంద్రంలో గల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారని ఆయన తెలిపారు.

# దేవిమాత మండపాలకు పట్టుచీరాల పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య, నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ధన్ పాల్ లక్ష్మీబాయ్ & విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్వాడి గల్లీ DSN కార్యాలయంలో నిర్వహించిన పట్టుచీరాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ట్రస్ట్ చైర్మన్ ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవి నవరాత్రుల సందర్భంగా ఇందూర్ నగరంలోని దాదాపు 250 మండపాలకు పట్టుచీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.గత 11 ఏళ్ల నుండి తన ట్రస్ట్ ద్వారా ఈ సేవ కార్యక్రమాలతో పాటు హిందూ పండుగలకు తమ వంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు.హిందూ ధర్మంలో శరన్నవరాత్రి పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు, చెడుపై మంచి సాధించిన



విజయానికి ప్రతీకగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు.దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసుని తో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించిన సందర్భంగా ఈ పండుగను దుర్గాదేవికి అంకితం చేయబడిందని అన్నారు. హిందూ బంధువులు ఆడపడుచులు అంత ఐక్యతతో,భక్తి శ్రద్ధలతో నిర్వహించే దేవి నవరాత్రులకు తమ వంతు సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.హిందూ ధర్మరక్షణకు, హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడానికి ప్రతి కార్యానికి తన ట్రస్ట్ ద్వారా సేవలాందించడానికి ముందుంట మన్నారు అమ్మ ఆశీర్వాదం ఉంటే అన్ని ఉన్నట్లే అని రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని రైతన్నలు సకాలంలో వర్షాలు కురిసి అధిక పంటలు పండించి సుభిక్షంగా ఉండాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ధన్ పాల్ లక్ష్మీబాయి & విఠల్ గుప్త ట్రస్ట్ సభ్యులు ఉదయ్ కుమార్, ప్రణయ్ కుమార్, బిజెపి నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా సీఎంఆర్ఎఫ్

**- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సీఎంఆర్ఎఫ్ అనారోగ్య బాధితులకు ఎంతో ఆర్థిక నిలుస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. శనివారం సాయంత్రం కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాధితులకు కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డు లు అర్హులకు అందించామన్నారు. రుణమాఫీ చేసి చూపించామన్నారు. రైతులకు భరోసా అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు గ్యాస్ సిలిండర్ కు 500 రూపాయలు సబ్సిడీ 2 యూనిట్ల విద్యుత్ ఉచిత విద్యుత్తు అందిస్తున్నామన్నారు. భూభారతి ద్వారా రైతు సమస్యలు శాశ్వతంగా తొలగిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, జిల్లా



కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, మాజీ సి డి సి చైర్మన్ కారంగుల అశోక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నిమ్మ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు, గొడుగుల శ్రీనివాస్, పుట్నాల శ్రీనివాస్ యాదవ్, దోమకొండ శ్రీనివాసు గుప్తా, తదితరులు పాల్గొన్నారు.కామారెడ్డి పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయము లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను దాదాపు 54 లక్షల రూపాయలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాలలోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు. పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందించాము తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నా మన్నారు. రుణమాఫీ చేసి చూపించాం రైతు భరోసా అందిస్తున్నా మన్నారు.

## పాడి గేదల కొనుగోలు పై అవగాహన సదస్సు

**- డిప్యూటీ డైరెక్టర్ నాగేశ్వరరావు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా విజయ డెయిరీ ఆవరణ లో డిప్యూటీ డైరెక్టర్ నాగేశ్వరా వు ఆధ్వర్యం లో మిల్క్ కలెక్షన్ సెంటర్ ల అధ్యక్షులు మరియు సెక్రటరీలకు పాడి గేదెల కొనుగోలుపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా శనివారం రోజున పాల ఉత్పత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడు తు తెలంగాణ బ్యాంకు ద్వారా సబ్సిడీ ఇవ్వడానికి 5లక్షల వరకు individual గ లోన్ ఇవ్వాలని మరియు సకాలంలో అప్లికేషన్ ఫామ్ ను సూపర్వైజర్ ద్వారా పూర్తి చేసి పంపే విధంగా చూడాలని చెప్పడం జరిగింది. మరియు HDFC Bank ద్వారా లోన్ లు మరియు సబ్సిడి ఇచ్చే విదంగా చూడాలని చెప్పడం జరిగింది. డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ లోన్ తీసుకునే వారు ముందుకు రావాలని తీసుకునే వారికి లోన్ లు మరియు సబ్సిడి ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. మరియు దానా ను సకాలంలో తెప్పించి అందే విదంగా చూస్తానని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఇండస్ట్రియల్ దెవలప్మెంట్ జనరల్ మేనేజర్ లీడ్ బ్యాంక్ అధికారు లు, జిల్లా DVAHO జేడీ మరియు వివిధ bmcu ల ప్రెసిడెంట్ లు మరియు డెయిరీ అధికారులు. రైతులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ను కలిసి పై సమావేశం గురించి వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాడి అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన మాజీ రాష్ట్ర కార్యదర్శి

**సూర్య,బీర్కూర్.**



టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి అబ్దుల్ అహ్మద్ హైద్రాబాద్ లోని గాంధీ భవన్ లో కలిసి వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేసారు. అబ్దుల్ అహ్మద్ మాట్లాడుతూ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షులు అయిన తరువాత ప్రజల సమస్యలు తెలుసుకొని ఆ సమస్యలు తీర్చడం కొరకు గాంధీ భవన్ లో ఏర్పాటు చేసినటువంటి ప్రజా పాలన లో భాగంగా స్వయంగా మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు వివిధ సంస్థల కార్పొరేషన్ ల చైర్మన్లు, అధికారులు, ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పాటుపడుతున్నారని ప్రజలు గాంధీ భవన్ కు వెలితే మాకు న్యాయం జరుగుతుంది. మా సమస్యలు పరిష్కారం జరుగుతుందనే విధంగా నమ్మకము తో ఉన్నారని, ప్రజా ప్రతినిధులను సమస్యలు వెంటనే పరిష్కరించాలనే కార్యాచరణతో ముందుకు వెళుతున్నారని ఆయన తెలియచేసారు. ఒక వైపు పార్టీని, మరో వైపు ప్రభుత్వం నుండి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో ఆయన కృషి ఎనలేనిదని అన్నారు. ప్రస్తుతం బాన్సువాడ నియోజకవర్గం వైపు ప్రత్యేక దృష్టి పెట్టి ఇప్పుడు జరుగుతున్న రాజకీయ పరిస్థితులను సమీక్షించాలని మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి తెలియచేసాడు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## మౌలాన్ ఖేడ్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని మౌలాన్ ఖేడ్ గ్రామంలోనీ ప్రైమరీ పాఠశాలలోని బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిపారు పాఠశాల ప్రధానోపాధ్యా యుడు బేలా ఉపాధ్యాయుడి, సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలతో పాటు ,గ్రామంలోని యువతులు,మహిళలు అందరూ ఎంతో ఆనందంతో తీరు తీరు పువ్వులతోటి బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతోటి, ఆటలతోటి అందరూ ఆడుతూ పాడుతూ గణంగా సంబరాలను జరుపుకొన్నారు

## ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి

**సూర్య మాక్లూర్**



ఆలూరు మండలం కల్లెడ గ్రామానికి చెందిన పెద్దగాని కిరణ్ కుమార్ గౌడ్ సీనియర్ న్యాయవాది ఇటీవల గుండె పోటుతో మరణించడం జరిగింది.వారి ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజార్ కిషన్ రావు,దేగ పోశెట్టి,గోపాల్ నగేష్,శ్రీనివాస్,పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు

**- ప్రిన్సిపల్ గాంధీ**

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ లో శనివారం బతుకమ్మ సంబరాలు మహిళా విద్యార్థులు ఉపాధ్యాయురాలు ఘనంగా, బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ పండగ కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్లో ఉపాధ్యా యులు, విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ పాటలతో మహిళా విద్యార్థినులు ఉపాధ్యాయులు పాఠశాలలు అంత పూలవనంల బతుకమ్మల తో నింపి ఆటపాటలతో ఆనంద ఉత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు ప్రియదర్శిని,సంతోషి, సౌజన్య ,అనిత , శిల్ప,ప్రిన్సిపాల్ గాంధీ ,జహంగీర్, లక్ష్మణ్ సింగ్, రాజశేఖర్ ,విద్యారమణ ,బలవంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి స్వసక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా శనివారం వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రాంబాయి తెలిపారు.పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రకాష్ చిన్న పిల్లల్లో ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని, ఆరోగ్య సమస్యలతో ఉన్న 75 మంది మహిళలకు చికిత్సలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు నికత్, సిహెచ్ఓ రమేష్,పర్యవేక్షలు ఫరీదా,చంద్రకళ, డిఇఓ గీత,సుభాష్,ఆరోగ్య సిబ్బంది భాగ్య, పాలవ్వ,కవిత,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా గోదాముల తనిఖీ

**సూర్య మాక్లూర్**



ఆలూరు మండలంలోని కల్లెడ గ్రామం లోని పిఏసిఎస్ గోదాములను జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ శనివారం ఆకస్మికంగా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధైర్యపడొదని మండల వ్యాప్తంగా యూరియా నిల్వలు ఉన్నాయ ని,అవసరమైన ప్రతి ఒక్క రైతు తీసుకోవచ్చని అన్నా రు.రైతులు అవసరం మేరకే యూరియాను వడాలన్నారు.అదికంగా వాడ టం వలన భూసారం శక్తి తగ్గి పంట నష్టలు కలగవచ్చన్నారు.రైతులు గ్రామానికి రైతు వేదికను మంజూరు చేయాలని కోరగా ఆయన సానుకూ లంగా స్పందిస్తూ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి దేగ పోశెట్టి,ఆలూరు మండల వ్యవసాధికారి రాంబాబు, నీలగిరి శ్రీనివాస్, మహేష్, విఠల్, శివ,ధర్మయ్య,కృష్ణ,నర్సయ్య, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడే మహాలయ అమావాస్య - పూర్వీకులకు ఆత్మ శాంతి - మనకు సకల శుభాలు

**-ఈ రోజునే బతుకమ్మ సంబరాలు ప్రారంభం - ఈ రోజు నుంచే దుర్గా పూజ ఉత్సవాలు ప్రారంభం**

**సూర్య మోపాల్**

దసరాకు పది రోజుల ముందు రోజుల ముందు వచ్చే అమావాస్య మహాలయ అమావాస్య అని పిలుస్తారు. పితృ పక్షంలో అత్యంత ముఖ్యమైన రోజుగా పరిగణించే ఈ రోజున చనిపోయిన పూర్వీకులను పూజించి, వారికి తర్పణాలు, శ్రద్ధ కర్మలు, నిర్వహిస్తారు. ఈ ఒక్క రోజు చేసే శ్రాద్ధా కర్మలు పితృపక్షంలోని 15రోజుల కర్మలతో సమానమైన ఫలితాన్ని ఇస్తాయని నమ్ముతారు.

**మహాలయ అమావాస్య ప్రత్యేకత :**

మహాలయ అమావాస్య కేవలం ఒక సాధారణ అమావాస్య కాదు. దీనికి అనేక ఆధ్యాత్మిక మరియు సంస్కృతిక ప్రముఖ్యతలు ఉన్నాయి. ఈ రోజునే బతుకమ్మ పండుగ సంబరాలు





ప్రారంభమవుతాయి. ఈ రోజున భూమిపై నివసించే ప్రతి ఒక్కరి పూర్వీకులు తమ కుటుంబ సభ్యలను ఆశీర్వదించటానికి వస్తారని నమ్ముతారు. ఈ రోజు చేసే పూజలు, తర్పణాలు వారి ఆత్మలకు శాంతి మోక్షాన్ని అందిస్తాయని విశ్వాసం. ఈ రోజు నుంచే దుర్గా పూజ ఉత్సవాలు కూడా ప్రారంభమవుతాయి. పురాణాల ప్రకారం, ఈ రోజున అమ్మవారు మహిషాసురుడిని సంవరించడానికి భూమి పైకి వస్తారని చెబుతారు. అందుకే ఈ రోజు నుంచి దేవి నవరాత్రులు మొదలవుతాయి. ఈ రోజున దుర్గా దేవిని ఆహ్వానించి, పూజించడం వల్ల చెడు శక్తులు తొలిగిపోయిజీవితంలో శాంతి మరియు శ్రేయస్సు లభిస్తాయి.నదులలో స్నానం చేయడం వల్ల పుణ్యం వస్తుందని భావిస్తారు.

**మహాలయ అమావాస్య ఆచారాలు :**

**పితృతర్పణం :**

మహాలయ అమావాస్య రోజున నదులలో స్నానం చేసి, పూర్వికులకోసం పితృ తర్పణం నిర్వహిస్తారు. వారి ఆత్మ శాంతి కోసం అన్నదానం చేసి ప్రార్థిస్తారు.

**దేవి పూజ:**

ఈ రోజున దుర్గా దేవిని ప్రత్యేకంగా పూజిస్తారు. ఇది దేవి నవరాత్రి ఉత్సవాలకు నాంది పలుకుతుంది.

**ధాన ధర్మాలు:**

పేదలకు, బ్రాహ్మణులకు ధాన ధర్మాలు చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని నమ్ముతారు.ఈ విధంగా, మహాలయ అమావాస్య పూర్వీకులను స్మరించుకోవడానికి, దేవి ఆరాధనను ప్రారంభించడానికి ఒక పవిత్ర మైన రోజుగా పరిగణించబడుతుంది. ఈ రోజు తర్వాతే దసరా నవరాత్రులు ప్రారంభంవుతాయి, ఇది విజయానికి, దృష్ట శక్తులపై నుంచి విజయాన్ని సాధించడానికి ప్రతీకగా నిలుస్తుంది. అందుకే ఈ రోజుకు అంత ప్రాధాన్యత ఉంది.

## కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళా
## జిల్లా ఉపాధి కల్పన అధికారి రజిని కిరణ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రవేట్ రంగములో ఉద్యోగములు కలిపించేందుకు ఈ నెల 23న మంగళవారం రోజున ఉదయం 10:30 గంటల నుండి మద్యాహము 2 గంటల వరకు కలెక్టరేట్ లోని మొదటి అంతస్తు లో గల రూమ్ నెంబర్ 121 లోని జిల్లా ఉపాది కల్పనాది కార్యాలయం కామారెడ్డి నందు జాబు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుంది , అని జిల్లా ఉపాది కల్పనదికారి ఎం. రజనికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.నిజామాబాద్ /కామారెడ్డి లోని ప్రముఖ కంపనీ జింకేర్ హెల్త్ టిక్ . ప్రైవేట్ లిమిటెడ్, పల్స్ వన్ హాస్పటల్ మెడికల్ లోన్స్ ఇట్టి కంపనీలో సేల్స్ , ఫీల్డ్ ఆఫీసర్స్ ఆపరేషన్ 240 ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించబడును. వేతనము 20,000 ం5,000 ట్రావెల్ అలవెన్సెస్ మెడికల్ ఇన్సెంటివ్స్ బెనిఫిట్స్ కలవు. వయసు 18-30 years ఉండవలెను.మరియు టీం లీడర్స్ ఫీల్ ఆపరేటర్స్ 24. 3-4 Years అనుభవంతో పాటు LAP, NBFC, మెడికల్ లోన్స్ బ్యాంకింగ్. Age 24-36. Salari 35.000ం5000 ట్రావెల్ అలవెన్సెస్ మెడికల్ బెనిఫిట్స్ ఏదైనా డిగ్రీ పట్టా పొంది ఉండాలని ఆయన తెలిపారు. ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించబడును. ఈ ఉద్యోగాలు చేయదలచిన వారు ద్విచక్ర వాహనం ఉండవలెను అని అన్నారు. నిరుద్యోగ యువతీ/యువకులు అర్హులు. ఈ జాబ్ ఇంటర్వ్యూ కు హాజరు అయ్యే వా రు, 2సెట్లు బయో డేటా తో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు మరియు ఆధర్ కార్డు, ఫోటోలతో హాజరు కావాలని సూచించారు. మరింత సమాచారం కోసం 8074696931&, 7671974009. ఫోన్ నెంబర్ సంప్రదించగలరు.

## బదిలీపై వెళ్తున్న బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విధులు నిర్వహిం చిన టువంటి మేనేజర్ గీత బదిలీపై వెళ్లడంతో ఆమెను ఘనంగా సన్మానం చేపట్టారు. శనివారం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మండలం కేంద్రానికి చెందిన రైతులు మేనేజర్ గీత రెంజల్ నుండి బిక్కనూరు కు బదిలీపై వెళ్లడంతో ఆమెకు పూలమాల,శాలవతో సన్మానం చేపట్టారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు రాజేష్ అనే మేనేజర్ బదిలీపై రావటం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ ఆసాని ప్రశాంత్, మున్నూరు కాపు అధ్యక్షులు అమ్రా ది శేఖర్, రైతులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మోడల్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**- రంగు రంగుల పువ్వులతో బతుకమ్మల తయారు**

**- అంబరాన్ని అంటిన సంబరాలు**

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని అచ్చంపేట్ తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ ళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో రంగు రంగుల పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి ఆట పాటలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టి పడేలా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. విద్యార్థులంతా రంగు రంగుల దుస్తులు ధరించి ఈ వేడుకల్లో పాల్గొని రోజంతా ఉత్సాహంగ, ఉల్లాసంగా, సంతోషంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆట పాటల అనంతరం సాయంత్రం బతుకమ్మలను గంగమ్మ ఒడిలో నీటిలో వదిలారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య తో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యం పై దృష్టి సారించాలి

**సూర్య- నవీపేట్**



మహిళా ఆరోగ్య సాధికారత కోసం "స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభినయ్ ఆరోగ్యవంతమైన మహిళ బలమైన కుటుంబానికి పునాది" జాతీయస్థాయి ఆరోగ్య కార్యక్రమాన్ని మంగళవారం బినోల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అశ్విని ప్రారంభించారు. ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేకంగా వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. స్త్రీల ఆరోగ్యం పట్ల స్త్రీలకు అవగాహన కల్పించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని మండలంలో గల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మహిళలలో గుండె జబ్బులు, మధుమేహం, నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లను పరీక్షల ద్వారా గుర్తించి తగిన వైద్య చికిత్సలు, రిఫరల్ సేవలు అందిస్తామన్నారు. మహిళలు, కిశోర బాలికలలో రక్తహీనతను గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని, గర్భిణులను పరీక్షించి సరైన పోషకాహారం అవశ్యకతను గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి వివరిస్తామని అన్నారు. ఈరోజు 135 మంది మహిళలను పరీక్షించామని, ఉచిత మందులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు షైనీ, క్రిస్టిన, శశిధర్ మెడికల్ ఆఫీసర్ విద్యాసాగర్, ఎంఎల్ హెచ్ పి లు, స్టాఫ్ నర్సులు, సూపర్వైజర్ లు, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రైతులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే మహీధర ఫార్మర్స్ లక్ష్యం

**- పైడి ఎల్లారెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




మహీధర ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వార్షిక జనరల్ బాడీ సమావేశం పాల్గొన్న పైడి ఎల్లారెడ్డి.శనివారం రోజున మైదార ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ వార్షికోత్సవం సమావేశంలో పైడి ఎల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ మైదర కంపెనీ వ్యవసాయం మరియు వేట మరియు సంబంధిత సేవా కార్యకలాపాలలో పాల్గొంటుంది. మహీధర కంపెనీ లక్ష్యం రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం అని చెప్పడం జరిగింది. పైడి ఎల్లారెడ్డి తో పాటు సుభాష్‌రెడ్డి (సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి) కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి అగ్రి మంత్రి, జగదీశ్వర్‌రెడ్డి (మాజీ మంత్రి), అనుముల జగదీశ్వర్‌రెడ్డి (రేవంత్ రెడ్డి తమ్ముడు కొండల్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## వాసవి హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణంలోని వాసవి హైస్కూల్ ప్రాంగణంలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఉత్సాహభరితంగా,ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ పూలతో, విద్యార్థుల సందడితో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ చుట్టూ ఆడిపాడుతూ తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు,ఉపాధ్యాయులు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక,మహిళా గౌరవానికి ప్రతిబింబం అని పేర్కొన్నారు. ఆడబిడ్డల పండుగగా ప్రసిద్ధి చెందిన బతుకమ్మను చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ కలసి జరుపుకోవడం సంతోషకర మనిఅభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో ఉపాధ్యాయు లు,విద్యా ర్థులు కలసి రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి ప్రదర్శించారు. విద్యార్థులు బతుకమ్మ గీతాలు పాడుతూ, చీర కట్టుకుని పల్లె వాతావరణాన్ని గుర్తుచేస్తూ నృత్యాలు చేశారు. ఈ సందర్భాన్ని తల్లిదండ్రులు,స్థాని కులు కూడా వీక్షించి విద్యార్థులను అభినందించారు.ఈ సంబరాలు పాఠశాల మొత్తానికి పండుగ వాతావరణా న్ని తీసుకొచ్చాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ విజయకుమార్, ప్రిన్సిపాల్ లక్ష్మీ శ్వేత, మేనేజ్మెంట్ మోటమర్రి సంధ్యరాణి ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## అభ్యాసన పై తల్లిదండ్రులతో సమావేశం

**సూర్య రెంజల్**



పాఠశాల విద్యార్థులకు అందించినటువంటి విద్యాభ్యాసనపై తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధా నోపాధ్యాయులు మాధవరెడ్డి తెలిపారు. శనివారం రెంజల్ మండలంలోని దూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రు లతో సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాఠ శాల ప్రారంభం నుండి దసరా సెలవుల వరకు పాఠశాలలో విద్యార్థులకు అందించిన విద్యా బోధన అభ్యాసన పై మరియు పరీక్షలలో విద్యార్థులు సాధించిన ప్రతిభ పై వారికి అవగాహన కల్పించారు. అనంతరం పాఠ శాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో చిన్నారులు వేసినటువంటి వేషధారణను ప్రధానో పాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ సమావేశంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, పాఠశాల ఉపాధ్యాయు లు వెంకటలక్ష్మి, సాయన్న, ప్రభాకర్ ,కృష్ణ ఉన్నారు.

## పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పడగల్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మొదటగా బతుకమ్మను తయారుచేసి గౌరీ పూజా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ అందరిని అలరించారు. విద్యార్థులకు మన తెలంగాణ పండుగల పట్ల అవగాహన పెంపొందించేందుకుగాను ఇట్టి కార్యక్రమాలను నిర్వహించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఇటి కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్తులు

**సూర్య బోధన్**

బోధన్ మండలంలోని ఖండ్‌గాం గ్రామ ప్రజలు త్రాగు నీటి సమస్య గురించి, ఫిల్టర్ వాటర్ బాటిల్‌లను పట్టుకుని రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు మిసాలే నాగేష్ మాట్లాడుతు బోధన్ మండలం ఖండ్‌గాం, భిక్నెల్లి, సిద్దాపూర్ గ్రామాల్లో ప్రజలకి త్రాగు నీటీ సమస్య ఉండడంతో వేరే ఊరికి వెళ్ళల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అదేవిదంగా గ్రామానికి పక్కనే మంజీర నది ఉండి కూడా గ్రామంలో త్రాగు నీళ్ళు దొరకని పరిస్థితి వచ్చిందని అయన అన్నారు. అలాగే కొప్పర్గ వెళ్లాలంటే రోడ్డు సరిగ్గా



లేకపోవటం, ఖండ్‌గాం నుంచి కల్దుర్కి వెళ్లి నీళ్లు తేవటానికి వెళ్లాలంటే ఐదు కిలోమీటర్లు దూరం వెళ్లి రావాలంటే పది కిలో మీటర్లు బైక్ ఉన్న వాళ్ళు బైక్ పైనా కల్దుర్కి వెళ్లి రావాలంటే వారికి కూడ సమస్యగ మారిందన్నారు. మరి బైక్ లేని వాళ్ళు ఏవిధంగా తెచ్చుకుంటారని వారన్నారు. బోర్ నీళ్లు తాగడం వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. కావున అధికారులు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్రాగు నీటీ సౌకర్యం కల్పించాలని కోరారు. లేని పక్షంలో ఖండ్‌గాం, భిక్నెల్లి, సిద్ధాపూర్ గ్రామ ప్రజలు అందరూ కలిసి రోడ్ల పైన వచ్చి ఆందోళన కార్యక్రమలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఖండ్‌గాం గ్రామ ప్రజలు, భిక్నెల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య- నవీపేట్**

శివతాండ ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించామని ప్రధానోపాధ్యాయులు శివకుమార్ శనివారం తెలిపారు. సంప్రదాయ వస్త్రాలను ధరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల



ఆవరణలో వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించారు. పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ. బతుకమ్మ పండగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. ప్రకృతిలో వివిధ రకాల పూలను ఉపయోగించి బతుకమ్మను అలంకరించడం వల్ల ప్రకృతి ఆరాధన, పర్యావరణంపై పరిరక్షణను సూచిస్తుందని అన్నారు. ఈ పండగ ద్వారా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన పెరగడంతో పాటు మన సంస్కృతికి పిల్లలు మరింత దగ్గరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, మమత, ఏఎన్ఎం సావిత్రి, అంగన్వాడి టీచర్ అరుణ, ఆశ వర్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలో విజయోత్సవ సంబరాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించిన పిదప ఈ పోటీల్లో గెలుపొందిన ఆయా పాఠశాలల విద్యార్థులు బహుమతులు సాధించడంతో పడగల్, కుకునూర్, పచ్చలనాడుకూడా, తదితర గ్రామాల్లోని గెలుపొందిన విద్యార్థులను వారి సాధించిన బహుమతులను ఊరేగింపు చేసి విద్యార్థుల ను అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు జిల్లా స్థాయి అలాగే రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొంది పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయునికి సన్మానం

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని అచ్చంపేట్ మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్ సింగ్ ను గ్రామస్తులు శుక్రవారం సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు లాల్ సింగ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ చేతుల మీదుగా



అవార్డును అందుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు లాల్ సింగ్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేశారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామంలో ఇంటింటా తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను నచ్చజెప్పి విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం పట్ల గ్రామస్తులు ఆయనను అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగ్లా ప్రవీణ్, మాజీ సర్పంచ్ మంద బలరాం, అంజా గౌడ్, సలీమా, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఎన్ కె కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు

**సూర్య నసురుల్లాబాద్**

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాల ను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు పూలతో అందంగా అలంకరించిన



బతుక మ్మలను తెచ్చి కళాశాల ప్రాంగణం లో ఉంచి,సాంప్రదాయ పాటలు పాడుతూ కళాశాల మొత్తాన్ని ఉత్సవ వాతావరణం గామార్చారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ఇ.గంగాధర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతకు ప్రతీక అని, మహిళల ఆరాధనతో జరిగే ఈ పండుగ మన చరిత్ర, సంప్రదా యాలను గుర్తు చేస్తుందని తెలిపారు. బతుకమ్మ పండుగ ప్రజల జీవన విధానానికి, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కళా శాలలోని అధ్యాపకులు,విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఉత్సవాన్ని విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని వుమెన్ ఎంపవర్ మెంట్ సెల్ కోఆర్డినేటర్ రమ్యా యాస్మిన్ ఆధ్వర్యంలో ఐక్యాక్, ఎన్‌సీసీ, ఎన్ఎస్సెస్ విభాగాల సమన్వయంతో నిర్వహించారు.

## రూరల్ పోలీస్ స్టేషన్ లో శాంతి కమిటీ సమావేశం

**సూర్య బోధన్ రూరల్**

బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణ లో పోలీస్ శాఖ ఆధ్వర్య ంలో శాంతి కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవా లు ఉన్నందున




దుర్గామాత మండ పాల నిర్వాహకులు పోలీసులు సూచించిన సూచనలను తు.చ. తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న పెద్దలు, అధికారులు ఆయా గ్రామాలలో సమావే శం నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ బాబు, ఎస్సై మచ్చేందర్ రెడ్డి, సాలూరు ఎంపీడీవో శ్రీనివాస్, బోధన్ సాలురా మండలాల విద్యుత్ శాఖ ఏఈలు,సాలూర రెవెన్యూ ఇన్స్పెక్టర్ మెహర్ ఆనంద్ దుర్గామాత నిర్వాహకులు,యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

## మొదలైన బతుకమ్మ సంబరాలు మొదటి రోజున "ఎంగిలిపూల బతుకమ్మ "

**సూర్య కామారెడ్డి టౌన్**

పట్టణంలో పండగ వాతావరణం నెల కొంది.... ఎప్పటిలాగే అన్ని రకాల అడవి పూలను తీసుకువచ్చి ,అమ్మ వారి ని పసుపుతో గౌరమ్మ ను తయారు చేసి అన్ని రకాల ఎంగిలి పూలతో బతు కమ్మను పేర్చి ,అందులో గౌరమ్మను పెట్టి



మహిళలందరూ ఆడపడుచులతో కలిసి బ్రహ్మాండంగా చేసుకునే బతుకమ్మ సంబరాలు శనివారం రోజున పెంగిలిపూల బతుకమ్మ తో ప్రారంభమైంది..., బతుకమ్మ సంబరాల్లో భాగంగా మొదటి రోజైన "ఎంగిలిపూల బతుకమ్మ" శనివారం రోజు ఘనంగా ప్రారంభమైంది....

## వినతిపత్రం అందజేత

**సూర్య బోధన్**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగులకు 6000 రూపాయలు వృద్ధులు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, నేత, గీత, బీడీ కార్మికులకు 4000 రూపాయలు పెన్షన్ పెంచాలని కండరాల క్షీణత గల వారికి 15000 రూపాయలు



ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచి ఇవ్వాలని కొత్త పింఛన్లను ఇవ్వాలని మోస్రా మండలం చింతకుంట గ్రామ పంచాయతి కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో లసింగరి భూమయ్య మాదిగ ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, చందన విహెచ్‌పిఎస్, శివాంజలి బిడికార్మికురాలు, జ్యోతి, రాజయ్య ,లక్ష్మణ్, గంగారం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ఉచితంగా సైకిల్లు పంపిణి

**సూర్య బోధన్**

కోటగిరి మండలం ఎత్తోండా పాఠశాలలో చుట్టుపక్కల పలు గ్రామాల నుంచి వస్తున్న పేద విద్యార్థుల కోసం, వారు పడుతున్న ఇబ్బందులను గమనించి వారి చదువులకు ఆటంకం కలగకుండా




ఉండేందుకు వారికి లయన్స్ భవాని ఆదర్శ, లయన్స్ భవాని, లయన్స్ చందూర్ సేవ, నిజామాబాదు భూమి స్పెస్, లయన్స్ వర్ని క్లబ్లు సంయుక్తంగా ఏడుగురు విద్యార్థులకు శనివారం ఉచితంగా సైకిల్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో డిస్టిక్ సెక్రెటరి ఫర్ ఫార్మర్స్ వెల్ఫేర్ లయన్ పళ్లెంపాటి శివన్నారాయణ, రీజియన్ కో ఆర్డినేటర్ లయన్ పళ్లెంపాటి శ్రీధర్, జడ్‌సి లయన్ యలవర్తి రవీంద్రబాబు, నాలుగు లయన్స్ క్లబ్‌ల ప్రెసిడెంట్‌లు, సెక్రటరీలు ట్రెసరర్‌లు భవాని ల్కెయన్స్ క్లబ్ ట్రెజరర్ లయన్ బర్ల మధుకర్, సభ్యులు లయన్ అశోక్ సార్ లయన్ గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలివేలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రెక్స్ ఫర్డ్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య.బీర్కూర్.పోతంగల్**



రెక్స్ ఫర్డ్ స్కూల్లో బతుకమ్మ సంబరాల ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పూలు సేకరించి ఒక్కొక్క పువ్వేసి బతుకమ్మ లను పేర్చి ఆటపాటలతో కోలాటాలతో పండగను ఘనం గా నిర్వహించుకున్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు అందంగా బతుకమ్మలను పేర్చి వారి తో కోలాటా లను ఆడుతూ , పాడుతూ సంబరాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయు డు సాయి మాట్లాడుతూ తెలంగాణలోని ఆడపడుచులు ఎంతో ఇష్టంగా బతుకమ్మ పండుగ నిర్వహించుకుంటారని, అలాగే విద్యార్థులకు బతుకమ్మ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగిందని, ప్రతి సంవత్సరం పాఠశా లలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ, లావణ్య, అనురాధ, హారిక, శైలజ , విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం

**సూర్య, నాగిరెడ్డి పేట్,**

స్వస్ట్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా శనివారం మండలంలోని బొల్లారం గ్రామంలో మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు మండల వైద్య అధికారి డాక్టర్ సృజన్ కుమార్ తెలిపారు. వైద్య శిబిరంలో డెంటల్ స్పెషలిస్ట్ డాక్టర్.వి.శ్వేత



రోగులకు చికిత్సలు నిర్వహించారు. 118 మంది మహిళలకు బీపీ, షుగర్, వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పి అజయ్, పంచాయతీ కార్యదర్శి సంతోష్, సూపర్వైజార్స్ మణెమ్మ, డీఈఓ బాలకృష్ణ, ఏఎన్ఎం సంధ్యారాణి, మేల్ వర్కర్ మురళి , అశ్వక్ , ఆశ వర్కర్ పుష్ప, అంగన్వాడీ టీచర్ సత్తవ్వ, తదితరులు పాల్గొన్నారు.